క్లుప్తంగా

సోయా కొనుగోళ్లకు బ్రేక్

జైనథ్: మండల కేంద్రంలోని మార్కెట్‌యార్డు లో ప్రారంభమైన సోయా కొనుగోళ్లకు బ్రేక్ పడింది. వాతావరణం అనుకూలించకపోవడం తో ఈనెల 27 నుంచి 29 వరకు సోయా కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి గంగన్న ఒక ప్రకటనలో తెలిపారు.

డిజిటల్ లావాదేవీలపై అవగాహన

సిరికొండ: డిజిటల్ లావాదేవీలపై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలని నాబార్డ్ నోడల్ అధికారి ఆపద్ అక్బర్ అన్నారు. సోమవారం మండలంలోని పొచంపల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. బ్యాంకు రుణాలు, చెల్లింపులు, ఏటీఎం వినియోగం గురించి వివరించారు. కార్యక్రమంలో ఇంద్రవెల్లి సహకార బ్యాంకు మేనేజర్ కోసిరావు, నాబార్డ్ ఎఫ్ఎల్‌సీ లోకరాంరెడ్డి పాల్గొన్నారు.

28న అవయవదానంపై అవగాహన

ఆదిలాబాద్‌టౌన్: జాతీయ సైన్స్ డే ను పురస్కరించుకొని జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈనెల 28న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవయవదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, జంతుశాస్త్రం విభాగం అధిపతి విజయ్ కుమార్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. రిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జె.సురేశ్ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

లేబర్‌కార్డు కలిగి ఉండాలి

ఇచ్చోడ: ప్రతీ కార్మికుడి తప్పనిసరిగా లేబర్ కార్డు కలిగి ఉండాలని బిల్డింగ్ వర్కర్స్ సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజింగుల రాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన బిల్డింగ్ వర్కర్స్ సమావేశంలో మాట్లాడారు. కార్మికుల సమస్యల కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరంతరం పోరాడుతామన్నారు. అనంతరం బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్, పెయింటర్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సమావేశంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి కల్లెపెల్లి గంగయ్య, పాల్గొన్నారు.

నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

ఉట్నూర్‌రూరల్: వేసవిలో గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీపీ జైవంత్‌రావు అన్నారు. సోమవారం ఘన్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఛాప్రాల, గుట్టగూడ గ్రామాలను ప్రత్యేకాధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి సందర్శించారు. గ్రామస్తుల సహకారంతో పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం బోరుబావులను పరిశీలించారు. ఆయన వెంట కార్యదర్శి ప్రవీణ్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

ఆదిలాబాద్‌టౌన్: చట్టాలపై ప్రతిఒక్కరికీ అవగాహన అవసరమని సఖీ కేంద్రం సోషల్ కౌన్సిలర్ లావణ్య, కేస్ వర్కర్ నాగమణిలు అన్నారు. ఆదిలాబాద్ పట్టణం రాంనగర్‌లో గల ప్రభుత్వ పాఠశాల, ప్రతిభ హైస్కూల్, శ్రీసత్యసాయి విద్యానికేతన్ హై స్కూల్‌లలో సోమవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు, బాలికల చట్టాలు, గృహహింస, బాల్య వివాహాలు, సైబర్ క్రైం, పోక్సో చట్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్- 3194 ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టనున్న చలో యాదగిరిగుట్ట రాష్ట్ర మహాసభ పోస్టర్‌ను సోమవారం జిల్లా కేంద్రంలో సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు మునిగెల నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, కోశాధికారి ఆడే సురేశ్, రాథోడ్ బాబూలాల్, నల్ల రవీందర్, సుభాష్, శ్యాంసుందర్, గంగయ్య, మహేందర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

జైనథ్: కాంగ్రెస్ ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గంలో రూ. 5కోట్ల ఈజీఎస్ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని లక్ష్మీపూర్‌లో రూ. 6 లక్షల ఈజీఎస్ నిధులతో సీసీరోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు జెడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ బాలూరి గోవర్ధన్ రెడ్డి, గిమ్మ సంతోష్, అల్లూరి భూమారెడ్డి, యాల్ల పోతరెడ్డి, గంగారెడ్డి, కాప్రే జయమాల మనోజ్, మహిపాల్ రెడ్డి, మోహన్, అశోక్, నారాయణ పాల్గొన్నారు.

తీరిన వాగు కష్టాలు

- పూర్తయిన వంతెన నిర్మాణం
- రెండేళ్లకుపైగా కొనసాగిన పనులు
- దూరమైన గుబిడి, టెక్డిరాంపూర్ గ్రామస్తుల ఇబ్బందులు



కరంజి(టి) వాగుపై పూర్తయిన వంతెన

తాంసి: రెండేళ్లకుపైగా ఆగుతూ సాగుతూ.. కొనసాగిన కరంజి(టి) వాగుపై నిర్మించే వంతెన నిర్మాణ పనులు ఎట్టకేలకు పూర్తయ్యాయి. వాగుపై వంతెన నిర్మాణం పూర్తి కావడంతో గుబిడి, టెక్డిరాంపూర్ గ్రామాల ప్రజలకు వాగు కష్టాలు దూరమయ్యాయి. గత కొన్నేళ్లుగా వాగుపై వంతెన నిర్మాణం లేక అవస్థలు పడిన ప్రజలు వంతెన నిర్మాణ పనులు పూర్తి కావడంతో హర్షంవ్యక్తం చేస్తున్నారు. భీంపూర్ మండలంలోని కరంజి(టి) వాగుపై వంతెన నిర్మాణం లేక గత దశాబ్ద కాలంగా వాగుకి అవతలి వైపు వెళ్లేందుకు టెక్డిరాంపూర్, గుబిడి గ్రామాల ప్రజలు అవస్థలు పడ్డారు.

వర్షాకాలంలో రాకపోకలు బంద్..

ప్రతీ ఏటా వర్షాకాలంలో కరంజి వాగు ఉప్పొంగి ప్రవహిస్తే రాకపోకలు నిలిచిపోయేవి. రెండు నుంచి మూడు రోజుల వరకు బహ్య ప్రపంచంతో సంబంధాలు తెగి పోయేవి. అత్యవసర పరిస్థితుల్లో వరదనీటిలో నుంచి ప్రమాదకరంగా వాగు దాటాలిన్న పరిస్థితి ఉండేది. తమ గ్రామాలకు వెళ్లాలంటే వాగును దాటేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆయా గ్రామాల ప్రజలు వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. గత రెండేళ్ల క్రితం వాగుపై బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూర్ చేసింది. పనులు సైతం ప్రారంభించారు. వర్షాకాలంలో వాగులో వరద ప్రవాహం ఉండడంతో మొదటి ఏడాది పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. మళ్లీ పనులు ప్రారంభించిన గుత్తేదారు పనులు వేగవంతంగా చేపట్టి వాగుపై వంతెన పనులు పూర్తి చేశాడు. ఇన్నాళ్లు పడిన తమ కష్టాలు దూరమయ్యాయని ఆయా గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వంతెన నిర్మాణానికి రూ.4 కోట్లు..

కరంజి(టి) వాగుపై వంతెన నిర్మాణం కోసం గత ప్రభుత్వం రూ.4 కోట్ల నిధులు మంజూరు చేసింది. వాగుపై వంతెన నిర్మాణం లేక ఆయా గ్రామాల ప్రజలు పడుతున్న అవస్థలను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గత ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ప్రత్యేక చొరవ చూపి ప్రభుత్వం నుంచి నిధులు మంజూర్ చేయించి వంతెన నిర్మాణ పనులను సైతం ప్రారంభించారు.

ఇబ్బందులు దూరం



కరంజి(టి) వాగుపై వంతెన నిర్మాణం పూర్తవడంతో ఏళ్లుగా పడుతున్న ఇబ్బందులు దూరమయ్యాయి. ప్రతీ ఏటా వర్షాకాలంలో వాగు ఉధృతంగా ప్రవహిస్తే ప్రవహిస్తే తగ్గే వరకు వేచి ఉండాల్సి వచ్చేంది. వాగులో నుంచి వాహనాలు వెళ్లే పరిస్థితి లేక ప్రమాదకరంగా దాటే వాళ్లం.

– పుర్క శ్రీకాంత్, యువకుడు కొజ్జన్‌గూడ

ఏళ్ల నాటి కల నెరవేరింది



కరంజి(టి) వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని గత కొన్నేళ్లుగా ప్రభుత్వానికి విన్నవించాం. వంతెన నిర్మాణం పూర్తి కావడంతో ఏళ్ల కల నెరవేరింది. వంతెన నిర్మాణం చేపట్టాలని గతంలో ఎన్నికల బహిష్కరణకు కూడా సిద్ధమయ్యాం.

– రవీందర్‌రెడ్డి, గుబిడి గ్రామస్తుడు

కేంద్రం నిధులతోనే అభివృద్ధి పనులు

- ఎంపీ సోయం బాపూరావు



సీసీరోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న ఎంపీ

తలమడుగు: కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావు అన్నారు. సోమవారం మండలంలోని నందిగామ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ. 10 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ఎంపీ నిధులతో రూ. 9 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాకు రూ. 2 కోట్లు నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. కమీషన్లు తప్పా.. ఎలాంటి పనులు చేయలేదని ఆరోపించారు.కార్యక్రమంలో బీజేపీ నాయకుడు జీవీ రమణ, ఎంపీపీ కల్యాణ లక్ష్మి రాజేశ్వర్, కాంగ్రెస్ నాయకులు. ప్రకాష్ రావు, మాధవరావు, ప్రతాప్, శ్రీనివాస్ నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్‌రూరల్: కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాల్లో సీసీరోడ్లు, డ్రెయినేజీలు, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తోందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. సోమవారం మండలంలోని చాందా(టి), పొచ్చ గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులతో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, భూమన్న, చిక్కాల దత్తు, లాలా మున్నా, జోగు రవి, అభినవ్ సర్దార్, వేద వ్యాస్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

జైనథ్: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కరమే ధ్యేయమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. సోమవారం మండలంలోని గిమ్మ గ్రామంలో ఉపాధిహామీ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్ హయాంలో కొన్ని గ్రామాల పట్ల కక్ష్యపూరితంగా వ్యవహరించడం జరిగిందన్నారు. తమకు ఓట్లు వేయని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని ఆరోపించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఈజీఎస్ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మార్చి 31లోగా అన్ని పనులు పూర్తి చేస్తామన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కట్కం రాందాస్, కాళ్ల మోహన్, ముకుంద్ రావ్ పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠాపన



తాంసి: ప్రతిష్ఠించిన శ్రీసీతారాముల విగ్రహాలు

తాంసి: మండలంలోని కప్పర్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీసీతారామాంజనేయ ఆలయంలో సోమవారం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా ఆలయ ప్రాంగణంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య 11 జంటలతో హోమం, అర్చన, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ గోపాలకృష్ణ మఠాధిపతి యోగానంద సరస్వతి చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించారు. ధ్వజస్తంభం, నవగ్రహ విగ్రహలను సైతం ప్రతిష్ఠించారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఆదిలాబాద్ మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న, మాజీ ఎంపీ నగేశ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా గ్రామస్తులు వారిని సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్, తాంసి జెడ్పీటీసీ రాజు, భీంపూర్ జెడ్పీటీసీ సుధాకర్, ఎంపీటీసీ లక్ష్మి, సదానంద్, మార్కెట్ డైరెక్టర్ మహేందర్, గంద్రత్ సుజాత తదితరులు పాల్గొన్నారు.



జైనథ్: హాజరైన భక్తులు

జైనథ్: మండలంలోని లక్ష్మీపూర్‌లో నిర్మించిన శ్రీరామాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మూడు రోజులుగా హోమం, పూజ కార్యక్రమాలు నిర్వహిస్తుండగా.. చివరి రోజు వేదమంత్రోచ్చారణలతో విగ్రహ ప్రతిష్ఠాపన గావించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై శ్రీరాముడిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. మాజీ మంత్రి జోగు రామన్న, ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, మాజీ జెడ్పీ చైర్మన్ చిట్యాల సుహాసిని రెడ్డి, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, జెడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్‌రెడ్డి, ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

నేరడిగొండ: మండలంలోని చించోలిలో సోమవారం ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని, భక్తి మార్గంలో నడవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి



వివరాలను అడిగి తెలుసుకుంటున్న డీఈవో

తలమడుగు: విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని డీఈవో ప్రణీత అన్నారు. సోమవారం మండలంలోని దేవాపూర్‌లో జెడ్పీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం, రిజిస్టర్లను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థుల వివరాలు తెలుసుకున్నారు. సిలబస్ ఎంతవరకు పూర్తయిందని అడిగారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. అలాగే మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం అందించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలను సందర్శించిన జీసీడీవో

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని సీహెచ్ ఖానాపూర్ బాలికల ఆశ్రమ పాఠశాలను ఐటీడీఏ జీసీడీవో ఛాయా సోమవారం సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలికలు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. విద్యార్థులు వారి చదువును మధ్యలో మానేయకూడదన్నారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న దృష్ట్యా ఉపాధ్యాయులు బోధించిన వాటిని ప్రణాళిక ప్రకారం చదువుకోవాలన్నారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు.

ఘనంగా హీరాసుక జయంతి



జ్యోతి ప్రజ్వాలన చేస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఇంద్రవెల్లి: గోండి ధర్మగురు హీరాసుక జయంతి వేడుకలను సోమవారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు మండల కేంద్రంలోని పర్ధాన్‌గూడలో స్మారక జెండ వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఆదివాసీ తొమ్మిది తెగలతో పాటు పర్ధాన్ కులస్తులు ఐక్యంగా ఉండాలని, అప్పుడే ప్రభుత్వాలు స్పందించి న్యాయమైన హక్కులు, సమస్యలు సాధించుకునేందుకు అస్కారం ఉంటుందన్నారు. గత ప్రభుత్వాలు తమకు కేవలం ఓటు బ్యాంకుగానే పరిగణించారని, సమాజ్ అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. అనంతరం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు వినతిపత్రాలు అందజేశారు. హీరాసుక జయంతికి రూ. 50 లక్షలు కేటాయించి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, జిల్లా కేంద్రంలో భవన నిర్మాణం కోసం మూడెకరాల స్థలం కేటాయించాలని కోరారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ఐటీడీఏ ద్వారా ప్రత్యేక డీఎస్సీ నిర్వహించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అటవీ దేవతలను నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న ఆదివాసీలను ఆర్ఎస్ఎస్ పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. అలాంటి వారిని గుర్తించి వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఆదివాసీ పిల్లలను ఉన్నత చదువులు చదివించేందుకు ఎంత ఖర్చునైనా భరించేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ యువత చేసిన సంప్రదాయ నృత్యం ఆకట్టుకుంది. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ వికాస్ మహతో, ఉత్సవ కమిటీ జిల్లా అధ్యక్షుడు, దుర్వ నగేశ్, పూసం ఆనంద్‌రావ్, మెస్రం మనోహర్, మడావి శంకర్, గేడం జ్ఞానేశ్వర్, మడావి విశ్వనాథ్, మరప రాజు, సోయం రాందాస్, గేడం భారత్, సిడాం రాంకిషన్, కొడప నగేశ్ పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

నార్నూర్: గాదిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు ఆదివాసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెందూర్ సంతోష్ మాట్లాడుతూ.. పకడ్బందీ ప్రణాళికతో, ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని చదవాలన్నారు. కళాశాల ఎస్‌వో ప్రియాంక, సంక్షేమ పరిషత్ విద్యార్థి సంఘం అధ్యక్షుడు కోరింగ సంబు, మెస్రం గోవిందు, సోనేరావు, మాణిక్, లింగు, కాంగ్రెస్ నాయకులు మెస్రం అంబురావు, తిరుపతి పాల్గొన్నారు.

ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండాలి

ఆదిలాబాద్‌రూరల్: ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండాలని జేఏసీ చైర్మన్ పుల్కం లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం ఆదిలాబాద్ పట్టణంలోని సంఘ భవనంలో మాట్లాడారు. ముదిరాజ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కరం కోసం కృషి చేస్తామన్నారు. సమావేశంలో జేఏసీ కమిటీ ప్రధాన కార్యదర్శి సదానందం, ఆదిలాబాద్ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాము, దర్శ రవి, కోశాధికారి బొజ్జ సంతోష్, బొజ్జ నారాయణ, సలెంద్రా రాజు, బొమ్మెన్న లస్మన్న, పొచన్న పాల్గొన్నారు.

కల్వర్టుకు మరమ్మతులు

బోథ్: మండల కేంద్రంలోని గాంధీ చౌక్ సమీపంలో కల్వర్టుపై రంధ్రం పడడంతో ఈనెల 23న సాక్షిలో ‘ప్రమాదకర గుంత’ శీర్షికను ప్రచురితమైన కథనానికి బోథ్ గ్రామ పంచాయతీ అధికారులు స్పందించారు. కల్వర్టుపై పడిన రంధ్రాన్ని మూసివేశారు. గతకొంత కాలంగా కల్వర్టుపై రంధ్రం పడటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రంధ్రం మూసివేయడంతో కాలనీవాసులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

ఎమ్మెల్యే పరామర్శ

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని బుద్దనగర్ కాలనీకి చెందిన మాజీ ఎంపీటీసీ భవాలే శిలానంద్ గుండెపోటుతో, శామీమ్ సుల్తానా అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సోమవారం బాధిత కుటుంబాలను పరామర్శించి, మృతికి గల కారణలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముఖడే ఉత్తం, పట్టణ అధ్యక్షుడు జహీర్, జితేందర్, సోన్ కాంబ్లే మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ: మండలంలోని బుగ్గారం గ్రామానికి చెందిన లచ్చు నాయక్ ఇటీవలే మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సోమవారం వారి నివాసానికి చేరుకొని బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సన్మానం

బోథ్: బోథ్ మార్కెట్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డిని సీపీఐ నాయకులు, గ్రామస్తులు సోమవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో శాలువాతో సత్కరించారు. యార్డులో ఉన్న సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గోవర్ధన్, చషాకీర్, నరేశ్, సుమేర్ పాషా, ప్రేం, మున్సిఫ్, నేరడిగొండ సీఈవో నాగభూషణ్, బారె నాగేందర్, బారె భోజన్న, బారె నవీన్, నాసర్ అహ్మద్, గంగాధర్, పసుల చంటి, అబూద్ పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ ప్రారంభోత్సవం

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ పట్టణ కేంద్రంలో అభయాంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవాన్ని సోమవారం భక్తులు ఘనంగా నిర్వహించారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుమన్ రాథోడ్, ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగం ఈఈ భీంరావు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు

నేరడిగొండ: మండల కేంద్రంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠాపన కార్యక్రమం మంగళవారం నుంచి గురువారం వరకు నిర్వహించనున్నట్లు గ్రామస్తులు ఒక ప్రకటనలో తెలిపారు. నవగ్రహ, ధ్వజ, శిఖర, మందిర ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాలు ఉంటాయన్నారు.

నేడు బలగం కొమురయ్య రాక

బోథ్: సొనాల గ్రామానికి బలగం ఫేమ్ కొమురయ్య మంగళవారం రానున్నారు. స్థానిక వివేకానంద పాఠశాలలో జరిగే వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.

ఆర్థిక సాయం

తాంసి: మండలంలోని హస్నాపూర్ గ్రామానికి చెందిన చిన్నారి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. దీంతో గ్రామానికి చెందిన కొంత మంది వైద్య ఖర్చుల కోసం రూ.10వేల ఆర్థిక సాయం తల్లి శ్రీజకు అందజేశారు. అభిలాష్ రెడ్డి, సోని, రాములు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రక్తదానం

నేరడిగొండ: అత్యవసర సమయంలో రక్తదానం చేసి నేరడిగొండ మండలం రోల్‌మామడ గ్రామానికి చెందిన నోలే గంగాసింగ్ అనే యువకుడు ఉదారత చాటాడు. రక్తహీనతతో బాధపడుతున్న ఓ యువతికి ఓ పాజిటీవ్ రక్తం అవసరం కాగా.. నిర్మల్ బ్లడ్ బ్యాంక్‌లో నిల్వలు లేకపోవడంతో కుటుంబసభ్యులు నేరడిగొండ మండలానికి చెందిన సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్‌సింగ్‌కు సమాచారం అందించారు. దీంతో స్పందించిన ఆయన విషయాన్ని గంగాసింగ్‌కు తెలియజేయడంతో ఆయన స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేశారు.

ముగిసిన సప్తాహ వేడుకలు

జైనథ్: మండలంలోని సాంగ్వి గ్రామంలో బాజీరావ్ బాబా సప్తా ముగింపు వేడుకలను సోమవారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. బాబా ఆలయంలో ఉదయం పూజలు, గీతాపారాయణం, హరిపాట్ గావించారు. అనంతరం బాబా చిత్రపటాన్ని బంతిపూలతో అలంకరించిన పల్లకిలో ప్రతిష్ఠించి శోభాయాత్ర నిర్వహించారు. యువతీ, యువకుల నృత్యం, కోలాటాలు ఆకట్టుకున్నాయి.

నాణ్యమైన విద్య అందించేందుకు కృషి



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ: విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని పెద్ద బుగ్గారం గ్రామంలో గల ప్రభుత్వ బాలికల గురుకుల కళాశాలలో రూ.5 కోట్లతో నూతన అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు, సాంప్రదాయ కార్యక్రమాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, ఏలేటి దేవేందర్ రెడ్డి, జాదవ్ వసంత్‌రావు, రాథోడ్ సురేందర్, కృష్ణ, సాబ్లే ప్రతాప్ సింగ్, పాండు, తదితరులు పాల్గొన్నారు.

విచారణ పారదర్శకంగా చేపట్టాలి

ఆదిలాబాద్‌టౌన్: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణను పారదర్శకంగా చేపట్టాలని అంబేడ్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి అధ్యక్ష, కార్యదర్శులు అల్లూరి భూమన్న, ప్రధాన కార్యదర్శి దర్శనాల నగేశ్ అన్నారు. సోమవారం డీఎస్పీ జీవన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మావల పోలీసస్టేషన్ పరిధిలో ఎంబడి వంశీపై జరిగిన హత్యాయత్నం కేసు విచారణను వేగవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో శశికాంత్, రమేశ్, సాయిబాబా, వరప్రసాద్, బంజ భూమన్న, శ్రీనివాస్, దేవిదాస్, సందీప్ దాంద్లే పాల్గొన్నారు.

సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..

నేరడిగొండ: అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. అంగన్‌వాడీ వెల్ఫేర్ వర్కర్స్ టీచర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రకళ, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి కల్లేపల్లి గంగయ్య ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ఆడే గజేందర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మార్కెట్‌యార్డు మంజూరు చేయాలి

బేల: మండలానికి ప్రత్యేక మార్కెట్‌యార్డును మంజూరు చేయాలని సోమవారం రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కకు హైదరాబాద్‌లోని సచివాలయంలో యూత్ కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మల్లేష్, భూపెల్లి శ్రీధర్, మహిమూద్ ఖాన్, ఆనంద్‌రావు, చంద్రాల రాహుల్, శేఖర్, నవీన్‌రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

మల్టీపర్పస్ కేంద్ర నిర్మాణానికి భూమిపూజ

నార్నూర్: మండలంలోని కొత్తపల్లి(హెచ్) కొలాంగూడ గ్రామంలో ఐటీడీఏ నిధులతో మంజూరైన మల్టీపర్పస్ కేంద్ర నిర్మాణానికి సోమవారం ఎంపీపీ కనక మోతుబాయి భూమిపూజ చేశారు. ఆమె వెంట చౌహన్ డిగాంబర్, రాథోడ్ రామేశ్వర్, ఐటీడీఏ ఏఈ సునీల్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.